జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 05 ఫిబ్రవరి 2025




## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వివరించాలి



# గెలుపే లక్ష్యం

## ప్రతిపక్షం పని అయిపోయింది



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో పెనుబల్లి, వేంసూర్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని, నిరుపేద లబ్ధి పొందాలంటేనే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, ప్రతి ఇంటింటికి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని..

## చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు

పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



### మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్

# జన్మదిన వేడుక

కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అన్నదానం

రాజకీయాలలో తండ్రిని మించిన తనయునిగా గుర్తింపు రావాలని కోరిన పసుమర్తి చంద్రరావు.

**కల్లూరు ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ కళాశాలలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్ పుట్టినరోజు సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు భోజన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ%శీ% అధ్యక్షులు, కళాశాల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ ముందుగా డాక్టర్ యుగంధర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.రైతు కుటుంబం నుంచి వచ్చిన తుమ్మల నాగేశ్వరరావు కంటే మంచి గుర్తింపు తెచ్చుకోవాలని,యుగంధర్ రాబోయే రాజకీయాలలో మంచి నాయకునిగా ఎదగాలని,తండ్రిని మించిన తనయునుగా గుర్తింపు తెచ్చుకోవాలని వారు కోరారు. అనంతరం మండల కాంగ్రెస్ కార్యకర్తలు, మండల నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి సమక్షంలో పుట్టినరోజు కేక్ ను కట్ చేసి కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అలాగే ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచిపెట్టారు. మండల కాంగ్రెస్ నాయకులందరూ - మిగతా3లో



## సంక్లిష్టమైన కేసుల దర్యాప్తులో రాచకొండ ఐటీ సెల్ ముఖ్యపాత్ర

**సీపీ సుధీర్ బాబు**

**కమిషనరేట్ పరిధిలో నేర నియంత్రణలో ఐటీ సెల్ పాత్ర అభినందనీయం**

**హైదరాబాద్ :** రాచకొండ కమిషనరేట్ ఐటి సెల్ విభాగ అధికారులు మరియు సిబ్బందితో మంగళవారం కమిషనర్శ్రీ సుధీర్ బాబు, ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటీ సెల్ యొక్క సోషల్ మీడియా, సిసిటిఎన్ఎస్, కోర్ టీమ్, సిఇఐఆర్, ప్రజావాణి ఫిర్యాదుల వంటి పలు విభాగాల పనితీరును, ఫలితాల ప్రగతిని కూలంకషంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో నమోదైన పలు ప్రాధాన్యమైన మరియు సంక్లిష్టమైన కేసుల దర్యాప్తులో రాచకొండ ఐటీ సెల్ ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నదని అభినందించారు. హత్య కేసులు, ప్రాపర్టీ నేరాలు, చైన్ స్నాచింగ్, వాహన దొంగతనాలు, మొబైల్ దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల వంటి పలు సంక్లిష్టమైన కేసులను త్వరితగతిన చేదించడంలో సాంకేతికపరమైన తోడ్పాటు అందిస్తూ ఐటీ సెల్ బృందం కృషి చేస్తోందని కమిషనర్ ప్రశంసించారు. రాచకొండ ఐటీ సెల్ యె?క్క సమర్ధవంతమైన పనితీరు ద్వారా ఎన్నో సంక్లిష్టమైన నేరాల్లో సాంకేతికపరమైన సాక్ష్యాల సేకరణ ద్వారా అసలైన నిందితులను వీలైనంత తక్కువ సమయంలోనే పట్టుకోవడం సాధ్యమైందని, నేరస్తులకు ఖచ్చితమైన, కఠినమైన శిక్షలు పడడం జరుగుతోందని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న దొంగతనాలు, దోపిడీలు, రోడ్డు ప్రమాదాలు, స్త్రీలు మరియు పిల్లల అపహరణ వంటి ఎన్నో కేసులలో బలమైన సాక్ష్యాధారాలను ప్రతీ ఏరియాలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు అందిస్తున్నాయని సీపీ ప్రశంసించారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, ఇప్పటికే అమర్చిన కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. నేరుగా పోలీస్ స్టేషన్కు రాలేని మరియు అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్న బాధితులు ఉపయోగించుకునే సోషల్ మీడియా విభాగం మరింత వేగంగా స్పందించాలని సూచించారు. నేర శాతాన్ని తగ్గించడానికి రాచకొండ పోలీసులు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను సామాజిక మాధ్యమాల్లో మరింతగా ప్రచారం చేయాలని, కళాశాలల్లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు తగ్గేలా ఎప్పటికప్పుడు వారితో సమన్వయం చేస్తూ పని చేయాలని, కేసుల దర్యాప్తులో వారికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందించాలని సూచించారు.

## మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ జన్మదిన వేడుక

-మొదటిపేజీ తరువాయి

యుగంధర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు, పెద్ద బోయిన శ్రీను, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, ధారా రంగ, మట్ట రామకృష్ణ , నోటి కృష్ణారెడ్డి, బాల, యాస శ్రీకాంత్ , మిమిక్రీ కిషోర్, కనకపుడి జయరాజు, కుంచాల గురవయ్య, యూసూబ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబానికి మోడీ సంతాపం

**హైదరాబాద్ :** మాజీ మంత్రి కేసీఆర్ కు.. ప్రధానీ మోదీ లేఖ రాశారు. గత కొద్ది రోజుల క్రితం కేసీఆర్ సోదరి మృతిచెందడంపై ఆయన సంతాపాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే దీనిపై ప్రధాని మోదీ సంతాపాన్ని లేఖ ద్వారా తెలియజేశారు. కాగా కేసీఆర్ సోదరీ సకలమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంగతి తెలిసిందే.

# సవ్యంగా జరగని మున్సిపాలిటీ విస్తీర్ణ ప్రక్రియ



**నర్సంపేట:** నర్సంపేట మున్సిపాలిటీ విస్తీర్ణం, గ్రామాల విలీనప్రక్రియ లోపా బూయిస్టాంగా జరిగిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు. మంగళవారం నర్సంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ,నర్సంపేట రూరల్ మండలం ఎంపీటీసీల డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తిగా విరుద్దంగా ఉందని, నిబంధనలను తుంగలో తొక్కి స్థానిక ఎమ్మెల్యే నిర్ణయం మేరకే అధికారులు వ్యవహారిస్తున్నారని అన్నాడు.ప్రజల భాగస్వామ్యం గానీ, ప్రతిపక్ష పార్టీలతో నిర్వహించిన సమావేశంలో తీసుకున్నా నిర్ణయాలు బుట్టదాఖలు చేశారని విమర్శించాడు. ఇక్కడ జరుగుతున్నటువంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ గారు దృష్టికి తీసుకెళితే ప్రభుత్వ నిర్ణయమని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పాత ముగ్ధంపురం గ్రామ పంచాయతీ ప్రజల కోరిక మేరకే ప్రత్యేక గెజిట్ ద్వారా జీవో విడుదల చేసి చెన్నారావుపేట లో విలీనం చేయడం జరిగిందన్నారు.ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు గతంలోనే చెన్నారావుపేటలో అంతర్లీనమైన పాత ముగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట రూరల్ మండలానికి కలిపి గురజాల ఎంపీటీసీ పరిధిలోకి తీసుకురావడం అనేది ప్రజలకు పూర్తిగా అన్యాయం చేయడమే అన్నాడు.రాజుపేట గ్రామాన్ని కలుపుతున్నామంటూ మొదట గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి,మళ్లీ తప్పుచేశమని చెంపలు వేసుకొని రాజుపేట గ్రామ విలీనం రద్దు చేస్తున్నామంటూ మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేయడం ఏంటని ప్రశ్నించ్చాడు.రాజుపేట గ్రామ శివారు దాటి కిలోమీటర్ దూరంలో ముత్తూజిపేట గ్రామం ఉన్నదని,ముతోజిపేట గ్రామాన్ని విలీనం చేస్తున్నామంటూ నోటిఫికేషన్ విడుదల చేస్తూ మ్యాపింగ్ చేసారు.నర్సంపేట నుంచి ముతోజిపేటకు రవాణా మార్గం ఎట్లా ఉన్నదో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాడు. ప్రజల అభిప్రాయం,గ్రామసభలు నిర్వహించకుండ ప్రజలు రేషన్ షాప్ కు వెళ్లి పెట్టిన సంతకాలు సేకరించిన గ్రామ సభలు జరిగి నట్లు,ప్రజలు ఆమోదం పలికినట్లు రికార్డులు సృష్టించి ఈ విలీనానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాలుపడ్డదని అన్నాడు.నర్సంపేట మున్సిపాలిటీ విస్తరించాలని మున్సిపాలిటీ ప్రజలు ఎవరైనా అడిగారా అంటూ ప్రశ్నించ్చాడు.మున్సిపాలిటీలో విలీనమైన గ్రామ ప్రజలు ఏనాడు ఎమ్మెల్యేను కలిసి మున్సిపాలిటీలో విలీనం చేయాలని కోరలేదన్నారు.ఉపాధి హామీ పథకం మీద దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారని అన్నాడు. గ్రామాలు విలీనంకావడం వల్ల నిధులు ఎక్కువగా వస్తాయి అని దుష్ప్రచారం చేశారుని. పైన ముఖ్యమంత్రికి,ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే కు అసలే పడదని నిధులు ఎలా వస్తాయో చెప్పాలన్నాడు.ఇది ప్రజా పాలనలా లేదని పిచ్చోళ్ళ పాలనలాగా ఉందన్నాడు.కేవలం విలీన గ్రామాల పరిధిలో ఉన్న వేలాది ఎకరాల అసైన్మెంట్ ఇతర భూముల పై ముఠాల కన్ను పడింది కాబట్టే ఈ గ్రామాల విలీనం చేశారని విమర్శించాడు.ఇంత పెద్ద ప్రక్రియ జరుగుతున్నప్పుడు ఒక్కసారైనా స్థానిక ఎమ్మెల్యే,మున్సిపల్ అడ్మిషన్ అధికారులతో ,రెవెన్యూ అధికారులతో ,పంచాయతీరాజ్ అధికారులు కలిసి సమీక్ష జరిపారని ప్రశ్నించారు.రూరల్ మండలంలో ఏడు ఎంపీటీసీలను ఏ ప్రతిపాదన కింద డీలిమిటేషన్ చేశారో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు బాధ్యత వహించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మండలపార్టీ అధ్యక్షులు,బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ,జడ్పీటీసీ,మండల ప్రధాన కార్యదర్శి,మాజీ కౌన్సిలర్స్,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు,క్లస్టర్ బాధ్యులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని రేజర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఉపన్యాసరత్న,నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో మంగళవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఉదయం ఆరాధన అష్టోత్తర పూజ సేవా కాలం పూర్తి అయ్యాక ఆవు పిడకల తోటి నిప్పురాజేసి, స్వచ్ఛమైన పాలతో సూర్యుడి ఎదురుగా బియ్యాన్ని వేసి చక్కటి పాయసం తయారుచేసి ద్రావిడ మీద సేవాకాలాన్ని పూర్తిచేసి,భక్తుల అందరి చేత ఆదిత్య హృదయం ఉపదేశ పూర్వకంగా పారాయణ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలని, మానసికమైన ఆరోగ్యం, శారీరకపరమైన ఆరోగ్యం రెండు మనిషికి అవసరమని సూర్య భగవానుడు ఈ రెండిటిని ఇస్తాడని, ఆయనకి పూషనుడు అని పేరని,అనగా మనని పోషించువాడు అని అర్థం అని, ఏ రకమైన పోషణ అని ప్రశ్న వేసుకుంటే శారీరకమైనటువంటి పోషణ మానసికమైనటువంటి పోషణ కూడా ఇచ్చి మనలో తేజస్సును పెంచేవాడు సూర్య భగవానుడని అన్నారు.మన పెద్దలందరూ కూడా సూర్య మండల మధ్యవర్తి అయిన శ్రీమన్నారాయణ భగవానుని పూజించే విధానాన్ని చక్కగా నేర్పారని,ఈరోజు తెల్లవారుజామున ఏడు జిల్లేడు ఆకులు నెత్తి మీద పెట్టుకొని స్నానమా చలించడం చాలా ఆరోగ్యానికి మంచిదని ఆయన అన్నారు.దీంట్లో ఆలయ ధర్మకర్తలు కమిటీ భక్తులు పాల్గొన్నారు.

## గంగారంలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను, మండల పరిధిలోని గంగారం గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసుకొని ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశవరావు, కావేటి అప్పారావు, కోటమర్తి జవహర్లాల్, వాడే మల్లేష్, వలపర్తి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు







సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వారి తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరిపినారు. భారీ కేక్ కట్ చేసి డాక్టర్ దయానంద్ ఆయనకు తినిపించారు. అనంతరం అందరికీ స్వీట్లు, కేకు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జన్మదిన సందర్భంగా సెల్ఫీలు తీసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు ఉత్సాహం చూపించినారు. అనంతరం ఆయనను పూలమాలలు,బొకేలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, మండల పట్టణ అధ్యక్షులు శివవేణు, గాదె చెన్నారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్,రఫీ వంగరిరాకేష్, కమల్ పాషా,యూనిస్, మధు,వినుకొండ కృష్ణ, గఫార్,చారి,తోట సుజలా రాణి,గంగ్ర విజయ సారధి రెడ్డి, ఆంగోతు రామారావు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యం

# ప్రతిపక్షం పని అయిపోయింది

-ముఖ్య కార్యకర్తల సమావేశంలో మట్టా.



సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో పెనుబల్లి, వేంసూర్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని, నిరుపేద లబ్ధి పొందాలంటేనే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, ప్రతి ఇంటింటికి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని, వారికి ఎటువంటి ఇబ్బంది ఉన్న అక్కడ నుంచే ఎమ్మెల్యే రాగమయి,లేదా నాకు ఫోన్ చేసి వారి కష్టాలను తీర్చే విధంగా పనిచేయాలని ముఖ్య కార్యకర్తలకు సూచనలు అందించారు. ప్రతిపక్షం పోటీ చేయడానికి లేరని,ప్రతిపక్షం పని అయిపోయిందని ఏ ఎన్నికల ముందు వచ్చిన గెలిపించి రాష్ట్రానికి బహుమతిగా అందించాలని సూచించారు. గత ప్రభుత్వం గారడీఅంకెల, మాటలతోటే పూటలు గడిపారని,మన ప్రభుత్వం పనులు చేయించి చూపుతోందని తెలియజేశారు. మీ గ్రామం అభివృద్ధి మీ చేతుల్లో ఉంది మీ వ్యక్తులను గెలిపించుకుంటే అభివృద్ధి కి ఆటంకం ఉండదని అన్నారు. గ్రామాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కారానికి మార్గాన్ని చూపించారు. అఖండ మెజారిటీతో గెలుపును మనమే కైవసం చేసుకోవాలని ముఖ్య కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# ఇన్ఫోసిస్ లో ఉద్యోగం సాధించిన మిస్ట్ విద్యార్థి శ్రావ్య శ్రీ

సత్తుపల్లి ఫిబ్రవరి4 ప్రజా జ్యోతి.



మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఈఈఈ ఫైనల్ ఇయర్ చదువుతున్న జి.జె.ఎస్ శ్రావ్య శ్రీ గత నెల జనవరి 27,29 తారీకులలో హైదరాబాద్ ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ లో ఉద్యోగ అవకాశాల కొరకు నిర్వహించిన అర్హత పరీక్ష, మౌఖిక పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి 3.6 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం పొందడం జరిగిందని, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కళాశాలలో చదివినందుకు క్రమశిక్షణతో పాటు,ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వలన,ప్రతి విద్యార్థికి నైపుణ్యత పై ఆసక్తి కలిగించే విధంగా బోధన జరుగుతుందని అన్నారు. ఇలాంటి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వలన ఉద్యోగ సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమెను కళాశాలప్రిన్సిపల్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజనీరింగ్ డిన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఏ క్యూ ఐ సి కోఆర్డినేటర్ డాక్టర్ రామచంద్ర రావు, ఈఈఈ విభాగ అధిపతి డాక్టర్ వై రాజశేఖర్ రెడ్డి,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి . రాఘవరాజు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు ఆమెను ఘనంగా అభినందించారు.

# చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు

పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు. ప్రపంచంలోని ఏథెన్స్ లోని పార్థినన్, ఈజిప్టు కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్ కు చర్యలు చేపట్టాలని, కాటేజీ ల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు. ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురవాస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ సంస్థకు ఐదుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ప్రముఖ సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ లిమిటెడు తమ కళాశాలకు చెందిన 5గురు విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత వారం హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్యాంపస్ పూల్ డ్రైవ్లో తమ విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరచారని, జిల్లాలోని అత్యధికంగా 5గురు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్లో 9 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్. ఆర్. రౌండ్లో 5 గురు అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 6 నెలల పాటు శిక్షణలో భాగంగా 3.60 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 9 లక్షల పై చిలుకు వార్షిక ఆదాయం పొందుతారని వారు తెలిపారు. 50కు పైగా అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించిన సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ లో తమ కళాశాల విద్యార్థినులు సిస్టమ్ ఇంజనీర్ గా ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సహకారంతో నిర్వహించిన ఎంపికలలో జిల్లాలోనే అగ్రగామిగా నిలవడం పై టాస్క్ యాజమాన్యానికి ప్రత్యేక కృత్జ్ఞతలు తెలియజేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డా యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రివేళలో రోడ్లపై తిరుగుతున్న 10 మందిపై కేసు నమోదు

-నగరంలో విస్తృతంగా పోలీసు తనిఖీలు

-ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పని లేకుండా అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్న 10 మంది యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలుఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో, వీధుల్లో సంచరించడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# రాయల రాము ఆధ్వర్యంలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



తల్లాడ, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్):

కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ జన్మదిన వేడుకలను తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఐనల నరసింహారావు, బొడ్డు రామ్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యువజన ఉపాధ్యక్షులు వారాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానిచే అభినందన పత్రం అందుకున్న

# బాలభారతి విద్యార్థి అజయ్



**తల్లాడ, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్):**
బాలభారతి విద్యాలయంలో తల్లాడకు చెందిన 2023-2024 విద్యాసంవత్సరం 10వ తరగతి విద్యార్థి తోట అజయ్ కి మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందన పత్రం కొరియర్ ద్వారా అందుకుంది. తోట అజయ్ వికసిత్ భారత్ లక్ష్యంతో గుజరాత్ లోని వాద్ నగర్ లో నిర్వహించిన "ప్రేరణ" కార్యక్రమంలో పాల్గొన్నందుకు గాను ఈ విశిష్టమైన గుర్తింపును పొందారు. ప్రధానమంత్రి మోదీ ఈ అభినందన పత్రాన్ని తోట అజయ్‌కు పంపించి, రాబోయే పరీక్షల్లో మంచి ప్రదర్శన చూపాలని ఆకాంక్షించారు. ఈ గౌరవాన్ని అందుకున్న అజయ్ ని పాఠశాల కరస్పాండెంట్ కొటగిరి ప్రవీణ్, కేఎస్ఎమ్ కళాశాల ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఇన్‌చార్జ్ యాచమనేని శశాంక్ అభినందించారు.

## అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా కేంద్ర బడ్జెట్

**-బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు..**





**తల్లాడ, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్)**
తల్లాడ మండలం కేంద్రంలోని రింగ్ రోడ్ సెంటర్ వద్ద తల్లాడ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నాగులు మాట్లాడుతూ ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని, చిన్న మధ్యతరగతి కుటుంబాలకు అధికమేలు చేస్తూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అభివృద్ధి పథంగా నడిచేలా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ కి మండల పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల రమేష్, నన్నపనేని శారద, సంగీతం సాయి చందు, ఆవద వెంకట రామారావు, వాదపల్లి నాగేశ్వరరావు, వేము అశోక్, చౌదా నాగేశ్వరరావు, గొల్లమందల నరేష్ పాల్గొన్నారు.

# 2025-26 ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
కేంద్ర ప్రభుత్వం 2025-26వ సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక కేంద్ర బడ్జెట్ సందర్భంగా బీజేపీ 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీజేపీ నాయకులు శీలం పాపారావు పాల్గొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు . భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో సామాన్యులకు , వ్యవసాయదారులకు , ఉద్యోగస్తులకు అందుబాటులో ఉండే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కేంద్ర బడ్జెట్ ను అందుబాటులోకి తీసుకురావడం శుభసూచకం అన్నారు . అలాగే ప్రతిపక్షాలు సైతం అభినందించే విధంగా ఉండటం గమనహర్హం హర్షనియం అన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు మంద సరస్వతి , బోయినపల్లి శేఖర్ , వీరవల్లి రాజేష్ గుప్తా , బచ్చు సతీష్ , చింతమల్ల వీరస్వామి , బండ్ల రేగన్ , కందుల శ్రీకృష్ణ , మట్ట




దుర్గాప్రసాద్ రెడ్డి , ప్రతాప్ , రుద్ర ప్రదీప్ , టౌన్ నాయకులు దీకొండ శ్యామ్ , పాలవు రాము , వెగ్గలం జగదీశ్ , ఊరుకొండ ఖాదర్ , రుద్ర ప్రతాప్ , గోలి ఫణి కుమారి , మన్యం నాగమణి , పసుమర్తి సతీష్ , పొట్టి మూర్తి జనార్దన్ , బాలి బిందు , మనోజ్ , దార్ల శంకర్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వివరించాలి

**-డాక్టర్ మట్టా**
**-గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి**
**-ముఖ్య కార్యకర్తల సమావేశంలో మట్టా**

**కల్లూరు ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):**
కార్యకర్తలందరూ సమిష్టి కృషితో పనిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని డాక్టర్ మట్టా దయానంద్ కార్యకర్తలను కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా అన్నారు.సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో కల్లూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని,గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని,నిరుపేదలు లబ్ధి పొందాలంటేనే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని,ప్రతి ఇంటింటికి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని,వారికి ఎటువంటి ఇబ్బంది ఉన్న అక్కడ నుంచే ఎమ్మెల్యే రాగమయి,లేదా నాకు ఫోన్ చేసి వారి కష్టాలను తీర్చే విధంగా పనిచేయాలని ముఖ్య కార్యకర్తలకు సూచనలు అందించారు.ప్రతిపక్షం పోటీ చేయడానికి లేరని,ప్రతిపక్షం పని అయిపోయిందని ఏ ఎన్నికల ముందు వచ్చిన గెలిపించి రాష్ట్రానికి బహుమతిగా అందించాలని సూచించారు.గత ప్రభుత్వం గారడిఅంకెల,మాటలతోటే పూటలు గడిపారని,మన ప్రభుత్వం పనులు



చేయించి చూపుతోందని తెలియజేశారు.మీ గ్రామం అభివృద్ధి మీ చేతుల్లో ఉంది మీ వ్యక్తులను గెలిపించుకుంటే అభివృద్ధి కి ఆటంకం ఉండదని అన్నారు. గ్రామాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుని,వెంటనే పరిష్కారానికి మార్గాన్ని చూపించారు.అఖండ మెజారిటీతో గెలుపును మనమే కైవసం చేసుకోవాలని ముఖ్య కార్యకర్తలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బాగా నీరజ దేవి ప్రభాకర్ చౌదరి లక్కినేని కృష్ణ పసుమర్తి చంద్రరావు ఏనుగు సత్యంబాబు, ఏఎంసి డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి పరిమి భరత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, లాయర్ రామ నర్సింహారావు,మోహన్ రెడ్డి,శివ నాయక్,తోట సుబ్బారావు,నల్లగట్ల కిషోర్ పెద్దబోయిన శ్రీనివాస రావు,కుక్క వేలాద్రి,కుక్కా రానా,జానపాటి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడవులు అభివృద్ధిపై విద్యార్థులకు అవగాహన

**-పిసిసిఎఫ్ సువర్ణ ఐఎఫ్ఎస్**
**-ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా పులిగుండాల**
**-ప్రతి ఒక్కరూ ప్రకృతిని, ప్రకృతి సంపదను కాపాడుకోవాలి**



**కల్లూరు ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):**
పులిగుండాల పర్యాటక ప్రాంతంలో పిసిసిఎఫ్ సువర్ణ ఐఎఫ్ఎస్ అటవీ శాఖ ఉన్నత అధికారులు మంగళవారం పర్యటించడం జరిగింది. పులిగుండాల ప్రాజెక్టుని ఏకో టూరిజం లో భాగంగా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు పులిగుండాల,హస్తల వీరన్న గుట్ట, లియోపాడ్ టవర్ ని సందర్శించడం జరిగింది . పులిగుండాలను ఏకో టూరిజం లో భాగంగా అభివృద్ధి చేసేందుకు ఏర్పాట్లు జరుగు తున్నాయని తెలంగాణ ప్రాంతంలో పులిగుండాల ముఖ్య పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఏకో టూరిజంలో భాగంగా ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమంలో కలెక్టర్ ఆదేశాల అనుసారం కల్లూరు మండలం పాఠశాలకు చెందిన విద్యార్థులు వన దర్శిని కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పులిగుండాల చూడడానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉన్నత అధికారులు సువర్ణ మాట్లాడుతూ అడవులు సంరక్షణ వృద్ధిలో భాగంగా విద్యార్థులు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ గురించి వివరించడం జరిగింది. అడవులలో రకరకాల పక్షులు,జంతువులు వాటి ఉపయోగములు,అవి అడవికి చేస్తున్న మేలు, అడవులలో ఔషధ మొక్కలు చెట్లు వాటి ఔషధోపయోగములు వాటి సంరక్షణ వీటి గురించి ఆసక్తికరంగా ప్రకృతి పాఠాలు విద్యార్థులకు బోధించడం జరిగింది. సామాజిక అడవులు వృద్ధి మన ప్రథమ బాధ్యత అని, ఇంటి చుట్టు పక్కల పుట్టినరోజు, పండుగ రోజుల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అన్నారు. పూర్వం మన పెద్దలు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటే వారని,మనం కూడ ఆ సంప్రదాయం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ భీమా నాయక్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఎఫ్ డి ఓ మంజుల, ఎఫ్ ఆర్ వో ఉమా, డిఆర్వో రామసింగ్, ఎఫ్బి ఓ భరత కుమార్, ఆజం అలీ, బీమా, ఎఫ్ బి ఓ ఉపేంద్రయ్య, కల్లూరు హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు తుమ్మల యుగంధర్ మార్కెట్ కమిటీ చైర్మన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి ప్రదాత గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ పుట్టినరోజు వేడుకలను ఖమ్మం నగర బీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలోలి 3 టౌన్ ప్రాంతంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావులి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట ఇస్తే తప్పని తత్వం ఉన్న మహా నాయకునీ కుమారుడు తుమ్మల యుగంధర్ తండ్రి మార్గంలోనే పయనిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా కీర్తింపబడుతున్నాడు ఈరోజు అతని పుట్టినరోజు వేడుకలు జిల్లా వ్యాప్తంగా ప్రతిపల్లె ప్రతి పట్టణం ఎల్లలు లేని సంతోషంతో ప్రజలు జరుపుకుంటున్నారు దీనికి కారణం ఆ కుటుంబం ఈ జిల్లాకు చేసిన అభివృద్ధి సంక్షేమం .40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని మహానాయకుడుగా కొనసాగుతున్న తుమ్మల తనయుడిని కూడా అదే బాటలో పయనింప చేస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు .వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ తల్లాడ రమేష్లి బూర్ల లక్ష్మీనారాయణ వెర్నా పండు నగర కురుమ సంఘం అధ్యక్షులు దేవర వెంకన్న నగర కుమ్మరి సంఘం అధ్యక్షులు శనిగరం ఉపేందర్ మాజీ



కౌన్సిలర్ సింగం అంజయ్య కాటన్ కొమరయ్య జట్ట కిష్టయ్య కాటం యాదయ్య సోమన బోయిన సత్యం, మరాటి యాదయ్య మంగ యాదయ్య బాలేం భిక్షం మాలిగ గౌరీ శంకర్ మరాఠీ బీరేష్ ఎమ్మె రామకృష్ణ ,బండ రవి తుపాకుల మధు, మలగ శ్రీకాంత్ రేగురవీందర్, రాజేష్, ఆరురి నరేష్, మోటేసాయి, తదితరులు పాల్గొన్నారు.

# రైలు క్రిందపడి మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం శ్రీనివాస నగర్ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి రైలుట్రాక్ కింద పడి మరణించాడు ఈ క్రమంలో రైల్వే పోలీసు పిలుపు మేరకు అన్నం ఫౌండేషన్,షైనింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ టీమ్ సహకారంతో డెడ్ బాడీనీ పోస్మార్ట్ కొరకు గౌర్నమెంట్ హాస్పటల్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాస్ అన్నం ఫౌండేషన్ టీమ్, షైనింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్, ధనమ్మ , అలీ,ఆఫ్రోద్,తదితరులు పాల్గొన్నారు. ఎవరికైనా ఈ వ్యక్తి ఆచూకీ తెలిస్తే సంప్రదించాల్సిన నంబర్స్: 9390024108,9550901266

# కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కూసుమంచి మండల తాసిల్దార్ కరుణ శ్రీ

పాలేరు ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ క్యాలెండర్ ను కూసుమంచి మండల తాసిల్దార్ కరుణశ్రీ , కెవిపిఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతర కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే లక్ష్యాలతో 1998 అక్టోబర్ రెండున ఏర్పడిన ఈ సంఘం దళిత హక్కుల కొరకు అనేక పోరాటాలు నిర్వహిస్తూ ఉన్నది ఎస్సీ ఎస్టీ జనాభా దామాషా ప్రకారం అధిక నిధులు కేటాయించి ఆయా గూడాలను అభివృద్ధి చేయాలని 2013 సంవత్సరంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించటం జరిగింది. గత 20 సంవత్సరం నుండి కెవిపిఎస్ జిల్లా క్యాలెండర్ సాంఘిక సంఘ సంస్కరణ ఉద్యమ మహానుభావుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే పెరియర్ రామస్వామి నారాయణ గురు పుచ్చలపల్లి సుందరయ్య వారి ఫోటోలతో ముద్రించడం జరుగుతుంది అట్టడుగునా ఉన్న ప్రజల కొరకు వారిచేసిన పోరాటాలను స్పూర్తిగా తీసుకొని మనమందరం ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.



అలాగే ఫిబ్రవరి 16 న జరిగే పాలేరు డివిజన్ విస్తృత సమావేశానికి కూసుమంచి మండల నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు మామిడాల ఉపేందర్ ,మండల కార్యదర్శి గోపి జానకి రాములు, ఉసికెల నాగరాజు, మునగాల నవీను శైవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ విషయంలో ఆందోళన వద్దు

-జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్

- లక్ష డప్పులు,వేల గొంతుకలకు రూ. 15వేలు ఆర్థిక సాయం



పాలేరు ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి

సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురుని అందిస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీలోని ఎదులాపురం ఎస్సీ కాలనీ వాసుల కోరిక మేరకు లక్ష డప్పులు, వేల గొంతుకలు కార్యక్రమానికి రూ. 15 వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అజరామరమైనదని కొనియాడారు. నాటి నుంచి తన జాతి కోసం భుజంపై వేసిన నల్ల జెండాని మార్చకుండా అలుపెరగని పోరాటం చేశారన్నారు. అందులో భాగంగా దేశ అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డును అందుకోవడం గొప్ప విషయం అన్నారు. జస్టిస్ షమీం అత్తర్ ఏకసభ్య కమిషన్ ప్రక్రియ ఆధారంగా అసెంబ్లీలో ప్రత్యేక భేటీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి చర్చించబోతుందన్నారు. తమ న్యాయమైన సమస్య కోసం మాదిగ, ఉపకలాలు చేస్తున్న లక్ష డబ్బులు వేల గొంతుకలు విజయవంతం కావాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొక్కు రాజు , యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తేలూరి రవి, ఎస్సీ కాలనీ సభ్యులు పొన్నెకంటి రామకృష్ణ, టేకుమట్ల శ్రీను, మేళ్లచెరువు రవి, మేళ్లచెరువు సురేష్, మేళ్లచెరువు నరేష్, పొన్నెకంటి రమేష్, పొన్నెకంటి చక్రవర్తి, పొన్నెకంటి అఖిల్, మామిడాల కిరణ్, ఏర్పుల మురళి, ఎల్లయ్య, బంక మధు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ కలిగించే "పదార్దాలకు "దూరంగా ఉందాం

-ఆశా కార్యకర్తలకు క్యాన్సర్ జబ్బుపై ప్రత్యేక అవగాహనలి

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ తరపున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బాణో త్ కళావతి బాయ్, జిల్లా అసాంక్రమిక వ్యాదుల నియంత్రణ పోగ్రాం అదికారి డాక్టర్ రామారావు అదేశాల మేరకు మండల పరిధిలో పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లముడి వెంకటేశ్వర్లు ,డాక్టర్ చెరుకూరి దివ్యశృతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పీహెచ్ సి లో ఆశ డే సందర్భంగా ఫిబ్రవరి 4న ప్రపంచక్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా పలు రకాల క్యాన్సర్ లు ఏ విధంగా సంక్రమిస్తాయి అనే విషయం మీద వర్క్ షాప్ (అవగాహన సదస్సు)నిర్వహించినారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం నిరోధించాలని నూనెలో పదే,పదే మరిగించి, ఉడికించిన పదార్దాలు తినవద్దు అని పాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి అని, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ సంచులు బదులు క్లాత్ బ్యాగ్ లు వాడాలని, అదే విధంగా విపరీతమైన ప్లాస్టిక్ కవర్లు వాడి పారేయటం వలన ఎన్నో జంతువులు జబ్బులకు గురి అవుతూన్నాయి అని, ఆడ, మగ వారికీ వ్యాపించే పలు రకాలు క్యాన్సర్ లు ప్రారంబ%శీ%లోనే గుర్తించి చికిత్స పొందాలి అని పర్యావరణ



పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృథ్వి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు,డాక్టర్ దివ్య శృతి, హెచ్ఇఓ గోవింద్ హెల్త్ సూపర్ వైజర్ లు సుబ్బలక్ష్మి, సరోజినీ, లంకా కొండయ్య, హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్, నాగేశ్వరావు పార్మసిస్టు పద్మజ, ఎఎన్ఎమ్ లు వి విజయ కుమారి, భారతి, లక్ష్మి, సత్య వాణి, విజయ కుమారి, విజయలక్ష్మి, నాగమణి, రాజేశ్వరి, సావిత్రి, సునీలారాణి వివిధ గ్రామాల్లో పని చేసే ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం లంకా కొండయ్య వస్త్ర సంచులు ఉపయోగించడం ద్వారా ప్లాస్టిక్ వాడకం తగ్గించవచ్చు అని కొంతమందికి ఉచితంగా వస్త్ర సంచులు పంపిణి చేసినారు.